వనం..మనం.. మనఊరి కోసం
RNI/APTEL/26/A3829
ప్రభ మనం
TELUGU DAILY
తెలుగు డైలీ
Gmail: prabhamanam@gmail.com

విలేకరులు కావలెను.
WANTED... WANTED...
ఆంధ్ర, తెలంగాణ నుండి
వెలువడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక
ప్రభ మనం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
ఆర్సీ ఇంచార్జీలు,సీసీ ఇంచార్జీలు మరియు మండల
విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్: వి. లింగమూర్తి
9000367833, 8074937223

కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 44 | పేజీలు : 4 వెల రూ./-4 | email: prabhamanam@gmail.com | గురువారం 02- 07 - 2026

# ఆధారాలు లేని ఆరోపణలు సహించం..

## సోషల్ మీడియా దుర్వినియోగంపై పవన్ హెచ్చరిక!

- ఆధారాలు లేని ఆరోపణలు సహించం.. సోషల్ మీడియా దుర్వినియోగంపై పవన్ హెచ్చరిక!
- వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయొద్దని పవన్ హెచ్చరిక
- ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు సహించబోమని స్పష్టం
- సైబర్ వేధింపుల బాధితుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు
- ఆధారాలతో ఫిర్యాదు చేస్తే బీఎన్ఎస్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు



సోషల్ మీడియా దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయడం సరికాదన్నారు.

2లో

## హజ్ యాత్రికులకు రూ.లక్ష సాయం.. మాట నిలబెట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వం



- విజయవాడ నుంచి వెళ్లిన హజ్ యాత్రికులకు లక్ష రూపాయల సబ్సిడీ
- 331 మంది యాత్రికుల ఖాతాల్లోకి నేరుగా రూ. 3.31 కోట్లు జమ
- అదనపు విమాన చార్జీల భారాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు మైనార్టీ వ్యవహారాల సలహాదారు కృతజ్ఞతలు
- తప్పుడు ప్రచారంపై వైసీపీ మీడియాను హెచ్చరించిన ప్రభుత్వ సలహాదారు

2026 మక్కా హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాసటగా నిలిచింది. విజయవాడ విమానాశ్రయం నుంచి ప్రయాణించిన వారిపై పడిన అదనపు విమాన చార్జీల భారాన్ని తగ్గించేందుకు, ఒక్కో యాత్రికుడికి లక్ష రూపాయల చొప్పున సబ్సిడీని విడుదల చేసింది. - మిగతా 2 లో

## జగన్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి: ధూళిపాళ్ల నరేంద్ర



- గత ఐదేళ్ల వైసీపీ పాలన రాజకీయ ప్రేరేపిత ఉగ్రవాదమని ఆరోపణ
- ప్రతిపక్షాలను అణచివేసిన జగన్‌కు శాంతిభద్రతలపై మాట్లాడే హక్కులేదన్న నరేంద్ర
- అమరావతికే ప్రజలు పట్టం కట్టారని.. జగన్ కుట్రలు సాగవని హెచ్చరిక
- కూటమి పాలనలో చట్టం తనపని తాను చేసుకుపోతోందని స్పష్టీకరణ

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. - మిగతా 2 లో

# జగన్ సంచలన ఆరోపణలు

# ‘సర్’ పేరుతో పెద్ద కుట్ర జరుగుతోంది

- స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పేదవాడి ఓటు హక్కును కాలరాస్తున్నారన్న జగన్
- ఓటు లేకపోతే పేదలు సంక్షేమ పథకాలకు ఎలా అర్హులవుతారని ప్రశ్న
- ఓటర్ల జాబితాలో అక్రమంగా జోక్యం చేసుకుంటున్నారని మండిపాటు

“ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరుతో రాష్ట్రంలో పెద్ద కుట్ర జరుగుతోంది. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పేదవాడి ఓటు హక్కునే కాలరాస్తున్నారు” అంటూ వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



2లో

## జగన్ చెప్పే ‘మావిగన్’ పేరు వింటేనే నవ్వు వస్తుంది: విష్ణుకుమార్ రాజు

- వచ్చే ఎన్నికలు మావిగన్ వర్సెస్ అమరావతి అన్న జగన్
- అమరావతిపై బురదజల్లేందుకు కొత్త డ్రామాకు తెరలేపారన్న విష్ణు రాజు
- మావిగన్ అంశమే జగన్‌కు హానికరంగా మారుతుందని హెచ్చరిక

ఏపీ రాజధానిగా ‘మావిగన్’కే తాము కట్టుబడి ఉన్నామని వైసీపీ అధినేత జగన్ ఈరోజు మరోసారి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. వచ్చే ఎన్నికలు మావిగన్ వర్సెస్ అమరావతిగా జరుగుతాయని ఆయన అన్నారు



2 లో..

## రాముడి గుడిలోనే దొంగతనమా: మోదీ, అమిత్ షాలపై జగ్గారెడ్డి ఆగ్రహం



- అయోధ్య రామమందిరంలో హుండీ డబ్బుల చోరీపై జగ్గారెడ్డి ఆగ్రహం
- యూపీలో, కేంద్రంలో బీజేపీ ఉన్నా దొంగతనం జరిగిందని మండిపాటు
- ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్

అయోధ్య శ్రీరామ మందిరంలో భక్తులు సమర్పించిన హుండీ డబ్బుల చోరీ ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యూపీలోనూ, కేంద్రంలోనూ బీజేపీ ప్రభుత్వమే ఉన్నా, రామాలయ ట్రస్ట్ వారి పరిధిలోనే నడుస్తున్నా. - మిగతా 2 లో

## విజయ్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర ఎమ్మెల్యేలకు రూ.35 కోట్ల ఆఫర్ ఆరోపణలు




- 15 మంది ఎమ్మెల్యేల రాజీనామాల ద్వారా ప్రభుత్వం పడగొట్టే యత్నమని ప్రచారం
- ఎమ్మెల్యేకు రూ.35 కోట్ల ఆఫర్ ఇచ్చారన్న ఆరోపణలతో ముగ్గురి అరెస్ట్
- డీఎంకే నేత సెంథిల్ బాలాజీ పేరు ప్రస్తావనకు రావడం రాజకీయంగా చర్చనీయాంశం
- ఆరోపణలను డీఎంకే ఖండిస్తూ.. ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవాలని సవాల్

తమిళనాడులో ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర జరిగిందంటూ సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.

## గూడూరులో దేశంలోనే అతిపెద్ద ఫర్నిచర్ పార్క్ రాబోతోంది:

- ‘పీ4’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రబాబు పిలుపు
- ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే తమ సంకల్పమని వెల్లడి
- గూడురు ఫర్నిచర్ పార్క్ ద్వారా 10 వేల మందికి ఉపాధి లభిస్తుందన్న సీఎం



2 లో..

“ఒకప్పుడు పెట్టుబడిదారులు రాష్ట్రం వదిలి పారిపోయారు. కానీ ఇప్పుడు మనపై ఉన్న నమ్మకంతో ఏపీని వెతుక్కుంటూ వస్తున్నారు” అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా పున్నపువారిపాలెంలో జరిగిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ఆయన, కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను ప్రజల ముందుంచారు.

## కొండపై హత్యకు ముందే రిహార్సల్.. పుణే కేసులో సంచలన విషయాలు


- హత్యకు ముందు రిహార్సల్ చేసినట్లు అంగీకరించిన నిందితులు
- జూన్ 18న కేతన్ అగర్వాల్‌ను లోహగడ్ కోటపై నుంచి తోసి హత్య



- ప్రత్యక్ష సాక్షులు లేకపోవడం పోలీసులకు సవాల్‌గా మారిన కేసు
- సీన్ రీకన్‌స్ట్రక్షన్, గైట్ అనాలిసిస్ చేస్తున్న పోలీసులు

పుణేలో సంచలనం సృష్టించిన రియల్టర్ కేతన్ అగర్వాల్ హత్య కేసులో దర్యాప్తు ముందుకు వెళుతోన్న కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. - మిగతా 2 లో

## బ్రేక్‌అప్‌లపై జెన్నిఫర్ లోపేజ్ ఆసక్తికర వ్యాఖ్యలు



- అవి వ్యక్తిగత ఎదుగుదలకు అవకాశాలని వ్యాఖ్య
- విడిపోయినప్పుడు పార్టీ చేసుకోవాలని సూచన
- హృదయం ముక్కలైనప్పుడే మనల్ని మనం మార్చుకుంటామని వెల్లడి

ప్రముఖ హాలీవుడ్ నటి, గాయని జెన్నిఫర్ లోపెజ్ తన విఫల ప్రేమ సంబంధాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. - మిగతా 2 లో

# జింఖానా క్లబ్‌కు కేంద్రం షాక్:

# ఖాళీ చేయాలంటూ షోకాజ్ నోటీసు

- ఢిల్లీ జింఖానా క్లబ్‌ను ఖాళీ చేయించేందుకు కేంద్రం చర్యలు వేగవంతం
- పబ్లిక్ ప్రెమిసెస్ చట్టం కింద క్లబ్‌కు షోకాజ్ నోటీసు జారీ
- జూలై 7న విచారణకు హాజరుకావాలని ఎస్టేట్ అధికారి ఆదేశం
- రక్షణ, ప్రజా భద్రత అవసరాల కోసం భూములు అవసరమంటున్న ప్రభుత్వం



2 లో

- లీజు రద్దు తర్వాత క్లబ్ ఆక్రమణ చట్టవిరుద్ధమని కేంద్రం వాదన

దేశ రాజధానిలోని అత్యంత కీలకమైన ల్యూటెన్స్ జోన్‌లో ఉన్న ఢిల్లీ జింఖానా క్లబ్‌ను ఖాళీ చేయించే దిశగా కేంద్ర ప్రభుత్వం తన చర్యలను వేగవంతం చేసింది.సఫ్దర్‌జంగ్ రోడ్డులోని 27.3 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంగణాన్ని స్వాధీనం చేసుకునేందుకు ‘పబ్లిక్ ప్రెమిసెస్ (ఎవిక్షన్) యాక్ట్, 1971’ కింద క్లబ్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి.

## అమెరికాలో విషాదం:

### వరదలో కారుతో సహా కొట్టుకుపోయిన ఏపీ టెక్కీ



- అమెరికాలోని కాన్సస్‌లో వరదల్లో చిక్కుకుని తెలుగు ఐటీ నిపుణుడు మృతి
- బాపట్ల జిల్లా దేవరపల్లికి చెందిన వెంకటేష్ దొప్పలపూడిగా గుర్తింపు
- కారుతో పాటు వరద నీటిలో కొట్టుకుపోయి దుర్మరణం
- మృతదేహాన్ని స్వదేశానికి పంపేందుకు భారత రాయబార కార్యాలయం ఏర్పాట్లు

అమెరికాలో జరిగిన ఘోర ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ ఐటీ నిపుణుడు దుర్మరణం పాలయ్యాడు. - మిగతా 2 లో

## ఆధారాలు లేని ఆరోపణలు సహించం..

## సోషల్ మీడియా దుర్వినియోగంపై పవన్ హెచ్చరిక!

మొదటిపేజీ తరువాయి – ఒకరి హక్కులను మరొకరు హరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును స్వాగతిస్తామని, కానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సహించబోమని స్పష్టం చేశారు. మత విశ్వాసాలను దెబ్బతీయడం రాజ్యాంగం కల్పించిన హక్కు కాదని పవన్ అన్నారు. వ్యక్తిగత దూషణలు, చంపేస్తామని బెదిరించడం, దేవుళ్లు, దేవతలపై ఉద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. నిర్మాణాత్మక విమర్శలను ప్రభుత్వం ఎప్పుడూ స్వాగతిస్తుందని చెప్పారు. సైబర్ వేధింపులు, పరువు ప్రతిష్ఠలను దెబ్బతీసే చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ పేర్కొన్నారు. నేరస్థులకు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఇందుకోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బాధితులు ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై బీఎన్ఎస్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## హజ్ యాత్రికులకు రూ.లక్ష సాయం..

## మాట నిలబెట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి – ఈ మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా యాత్రికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఈ ఏడాది రాష్ట్రం నుంచి మొత్తం 1,987 మంది హజ్ యాత్రకు వెళ్లగా, వారిలో 331 మంది విజయవాడ నుంచి ప్రయాణించారు. బెంగళూరు, హైదరాబాద్ విమానాశ్రయాలతో పోలిస్తే విజయవాడ నుంచి ప్రయాణించిన వారికి దాదాపు రూ. 80,000 అదనపు భారం పడింది. ఈ విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వారికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా, 331 మంది యాత్రికుల కోసం మొత్తం రూ. 3.31 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వ నిర్ణయంపై మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎండీ షరీఫ్ హర్షం వ్యక్తం చేశారు. గత ఏడాది (2025) కూడా విజయవాడ యాత్రికులకు ఇదే విధంగా ప్రభుత్వం అండగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం హామీలను నిలబెట్టుకుంటుందనడానికి ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో, వైసీపీ అనుకూల మీడియా వైఖరిపై షరీఫ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సబ్సిడీ చెల్లింపులో చోటుచేసుకున్న 15 రోజుల స్వల్ప జాప్యాన్ని ఆసరాగా చేసుకుని, సాక్షి పత్రిక, బ్లూ సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేశాయని ఆరోపించారు. ఇది అత్యంత దిగజారుడు రాజకీయమని, ఇటువంటి అసత్య ప్రచారాలను మానుకోకపోతే ప్రజలు మరోసారి తగిన బుద్ధి చెబుతారని 'తస్మాత్ జాగ్రత్త' అంటూ ఆయన హెచ్చరించారు.c

## జగన్ సంచలన ఆరోపణలు

## 'సర్' పేరుతో పెద్ద కుట్ర జరుగుతోంది:



మొదటిపేజీ తరువాయి –తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఓటర్ల ఎన్యుమరేషన్ ప్రక్రియలో భారీ అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓటర్లకు కనీసం ఫారాలు ఇవ్వకుండానే, ఇచ్చినట్లు రికార్డుల్లో నమోదు చేస్తూ వేలాది మంది పేర్లను జాబితా నుండి తొలగించేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. "చంద్రబాబుకు అసలు మానవత్వం ఉందా? ఓటు లేకపోతే పేదలు సంక్షేమ పథకాలకు ఎలా అర్హులవుతారు?" అని ప్రశ్నించారు. టీడీపీ శ్రేణులు ఒక ప్రత్యేక యాప్‌ను ఉపయోగించి ఓటర్ల జాబితాలో అక్రమంగా జోక్యం చేసుకుంటున్నాయని జగన్ ధ్వజమెత్తారు. తమకు అనుకూలమైన వారి ఓట్లను చేర్చుతూ, వ్యతిరేకంగా ఉన్న పేదల ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను, ఎన్నికల విశ్వసనీయతను పూర్తిగా దెబ్బతీసే చర్యని పేర్కొన్నారు. మంత్రి నారాయణ, ఒక మున్సిపల్ కమిషనర్ మధ్య జరిగినట్లు చెబుతున్న ఓ ఫోన్ సంభాషణ ఆడియోను జగన్ ఈ సందర్భంగా మీడియాకు వినిపించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో అధికార యంత్రాంగంపై అధికార పార్టీ రాజకీయ ఒత్తిళ్లు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ లీక్ అయిన ఆడియోనే నిదర్శనమని అన్నారు.

## జగన్ చెప్పే 'మావిగన్' పేరు వింటేనే

## నవ్వు వస్తుంది: విష్ణుకుమార్ రాజు



మొదటిపేజీ తరువాయి –మేనిఫెస్టోలో కూడా 'మావిగన్'ను పేర్కొంటామని తెలిపారు. జగన్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మండిపడ్డారు. "జగన్ చెబుతున్న 'మావిగన్' పేరు వింటేనే నాకు నవ్వొస్తోంది. మేనిఫెస్టో అంటే ప్రజలు అంగీకరించేలా ఉండాలి" అంటూ ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతిపై మళ్లీ బురదజల్లేందుకే జగన్ ఈ కొత్త డ్రామాకు తెరలేపారని విష్ణుకుమార్ రాజు మండిపడ్డారు. గతంలో మూడు రాజధానుల ముచ్చట చెబితే... రాష్ట్ర ప్రజలు వైసీపీని ఇంటికి పంపించారని అన్నారు. ఇప్పుడు మళ్లీ సరికొత్తగా 'మావిగన్' పేరు చెప్పి ప్రజలను తీవ్ర గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి చెందుతున్న అమరావతిని దెబ్బతీయాలని చూస్తే... రాబోయే రోజుల్లో జగన్‌కు ఈ 'మావిగన్' అంశమే రాజకీయంగా తీవ్ర హానికరంగా మారుతుందని హెచ్చరించారు.

## రాముడి గుడిలోనే దొంగతనమా:

## మోదీ, అమిత్ షాలపై జగ్గారెడ్డి ఆగ్రహం



మొదటిపేజీ తరువాయి –ఈ దొంగతనం జరిగిందని ఆయన అన్నారు. ఈ చోరీపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇన్నేళ్లుగా రాముడి పేరును కేవలం రాజకీయాల కోసం, ఓటు బ్యాంక్ కోసమే బీజేపీ వాడుకుందని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై విచారణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీల బృందాన్ని పంపనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అన్ని మతాలను గౌరవిస్తుందని, ఈ వైఫల్యానికి గాను ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపై జగ్గారెడ్డి స్పందిస్తూ... కేటీఆర్ ప్రస్తుతం ఖాళీగా ఉండి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి హామీలను అమలు చేస్తూ పాలనలో బిజీగా ఉన్నారని చెప్పారు. కేటీఆర్ ఎన్ని విమర్శలు చేసినా రేవంత్ రెడ్డే సీఎంగా కొనసాగుతారని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# జగన్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి: ధూళిపాళ్ల నరేంద్ర

మొదటిపేజీ తరువాయి –గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజకీయ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రోత్సహించిన జగన్‌కు, నేడు రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అరాచకాలు, దోపిడీలకు గత వైసీపీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని విమర్శించారు. జగన్ పాలనలో జరిగిన అమానుష ఘటనలను ధూళిపాళ్ల ఈ సందర్భంగా ప్రస్తావించారు. "వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన దళిత డ్రైవర్‌ను హత్య చేసి మృతదేహాన్ని నేరుగా ఇంటికి పంపితే, జగన్ ఆయనను పక్కన పెట్టుకుని తిరిగారు. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిని చేసి చిత్రహింసలకు గురిచేసి మృతికి కారకులయ్యారు. తన సోదరిని వేధిస్తున్నారని ప్రశ్నించిన విద్యార్థి అమర్నాథ్ గౌడ్‌పై పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారు. ఇటువంటి నేర చరిత్ర కలిగిన జగన్ నేడు నీతులు చెప్పడం హాస్యాస్పదం" అని మండిపడ్డారు. "నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నివాసంపైకి రౌడీలను పంపి, ఆయన పర్యటనలను అడ్డుకుంటూ భయోత్పాతం సృష్టించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడులకు తెగబడ్డారు. కానీ, నేడు ఘోరంగా ఓడిపోయినప్పటికీ జగన్ స్వేచ్ఛగా హెలికాప్టర్లలో తిరుగుతున్నారంటే, అది కూటమి ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనం" అని ధూళిపాళ్ల పేర్కొన్నారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చారని, 164 సీట్లతో ప్రజలు కూటమికి పట్టం కట్టినా ఆయన తీరులో మార్పు రాలేదని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'రూల్ ఆఫ్ ఫియర్' లేదని, కేవలం 'రూల్ ఆఫ్ లా' మాత్రమే నడుస్తోందని ధూళిపాళ్ల స్పష్టం చేశారు. విజయవాడ సాయికృష్ణ కేసులో ప్రభుత్వం తక్షణమే స్పందించి సిట్ ఏర్పాటు చేసిందని, లిక్కర్ స్కామ్‌పై విచారణ ముమ్మరం కావడంతోనే వైసీపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడొచ్చని, అయితే విధ్వంసం సృష్టించాలని చూస్తే మాత్రం ఉక్కుపాదంతో అణచివేస్తామని ఆయన హెచ్చరించారు.

# జింఖానా క్లబ్‌కు కేంద్రం షాక్: ఖాళీ చేయాలంటూ షోకాజ్ నోటీసు

మొదటిపేజీ తరువాయి –ఈ వ్యవహారంలో ఎస్టేట్ అధికారి తాజాగా స్పందిస్తూ, క్లబ్‌ను ఎందుకు ఖాళీ చేయించకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఇందు కోసం జూలై 7వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొన్నారు. క్లబ్ ప్రతినిధులు తమ వాదనలకు మద్దతుగా తగిన ఆధారాలను సమర్పించాలని, లేనిపక్షంలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. లీజు ఒప్పందాన్ని రద్దు చేసిన తర్వాత కూడా క్లబ్ ఈ ప్రాంగణంలో కొనసాగడం పూర్తిగా చట్టవిరుద్ధమని, అనధికారికమని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది. ప్రధానమంత్రి నివాసంతో సహా అనేక వ్యూహాత్మక ప్రాంతాలకు సమీపంలో ఉన్న ఈ భూమిని రక్షణ రంగ మౌలిక సదుపాయాలు, ప్రజా భద్రత, పరిపాలనా అవసరాలు మరియు ఇతర ప్రజా ప్రయోజన ప్రాజెక్టుల కోసం వినియోగించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. 1928 నాటి లీజు ఒప్పందం ప్రకారం ఈ క్లబ్ ఇక్కడ కార్యకలాపాలు సాగిస్తోంది. అయితే, ఒప్పందంలోని క్లాజ్ 4 ప్రకారం, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే పూర్తి హక్కు ప్రభుత్వానికి ఉంటుంది. ఈ నిబంధనను పురస్కరించుకునే కేంద్రం ప్రస్తుతం కఠిన చర్యలు చేపట్టింది. కాగా, క్లబ్ నిర్వహణలో అవకతవకలు జరిగాయని, సుమారు రూ. 47 నుంచి 48 కోట్ల వరకు అద్దె బకాయిలు ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే గత మే నెలలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను క్లబ్ యాజమాన్యం ఢిల్లీ హైకోర్టులో సవాలు చేయగా, ప్రస్తుతం ఆ కేసు విచారణలో ఉంది.

# విజయ్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర ఎమ్మెల్యేలకు రూ.35 కోట్ల ఆఫర్ ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి –ఈ కుట్రను రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం భగ్నం చేసిందని, ఈ కేసులో ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎన్‌డీటీవీ తన కథనంలో పేర్కొంది. ఎన్‌డీటీవీ కథనం ప్రకారం.. విజయ్ పార్టీకి చెందిన ఉతంగరై ఎమ్మెల్యే ఎన్. ఎలైయరాజా ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం బయటపడింది. అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని, అందుకు రూ.35 కోట్లు ఇస్తామని ఓ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధి తనను సంప్రదించాడని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ విషయాన్ని బయటకు చెబితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బెదిరించినట్లు కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు తొలుత చెన్నైలో ఒకరిని, అనంతరం కరూర్‌లో మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. దర్యాప్తులో ఈ వ్యవహారానికి డీఎంకే ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీతో సంబంధాలున్నట్లు గుర్తించినట్లు ఎన్‌డీటీవీ పేర్కొంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. ఈ ఘటనపై స్పందించిన తమిళనాడు మంత్రి సీటీ నిర్మల్ కుమార్.. సెంథిల్ బాలాజీకి సన్నిహితులే ఈ కుట్రలో ఉన్నారని ఆరోపించారు. విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు పలువురు ఎమ్మెల్యేలకు రూ.10 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు ఆఫర్లు ఇచ్చారని కూడా ఆయన ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను డీఎంకే ఖండించింది. దర్యాప్తు వివరాలను లీక్ చేసి ప్రజల్లో తప్పుడు ప్రచారం సృష్టించే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే అధికార ప్రతినిధి ఏ. శరవణన్ విమర్శించారు. తమ వద్ద ఆధారాలు ఉంటే సెంథిల్ బాలాజీని అరెస్ట్ చేయాలని సవాల్ విసిరారు.

## అమెరికాలో విషాదం: వరదలో కారుతో సహా కొట్టుకుపోయిన ఏపీ టెక్కీ

మొదటిపేజీ తరువాయి –బాపట్ల జిల్లా దేవరపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ దొప్పలపూడి (33) కాన్సస్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో కారుతో సహా కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో ఆయన కుటుంబంలోనూ, ప్రవాస భారతీయ సమాజంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. శనివారం మధ్యాహ్నం హ్యూస్టన్ నుంచి నెబ్రాస్కాలోని ఒమాహా నగరంలో ఉన్న తన నివాసానికి వెంకటేష్ కారులో బయలుదేరాడు. మార్గమధ్యంలో కాన్సస్‌లోని సమ్నర్ కౌంటీలో భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు పోటెత్తాయి. ఈ క్రమంలో ఆయన ప్రయాణిస్తున్న కారు ఓ వంతెన సమీపంలో వరద ఉధృతికి కొట్టుకుపోవడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. అత్యవసర సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నప్పటికీ, వరద ప్రవాహం తీవ్రంగా ఉండటంతో గాలింపు చర్యలకు ఆటంకం కలిగింది. అనంతరం పోలీసులు డ్రోన్లు, హెలికాప్టర్ల సాయంతో రాత్రంతా గాలించి, ఆదివారం ఉదయం వెంకటేష్ మృతదేహాన్ని వెలికితీశారు. హెచ్-1బీ వీసాపై అమెరికాలో ఐటీ నిపుణుడిగా పనిచేస్తున్న వెంకటేష్ మృతి పట్ల హ్యూస్టన్‌లోని భారత కాన్సులేట్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడించింది. మరోవైపు, వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకునేందుకు 'గోఫండ్‌మీ' ద్వారా నిధుల సేకరణ కూడా ప్రారంభించారు.

## బ్రేక్‌అప్‌లపై జెన్నిఫర్ లోపేజ్ ఆసక్తికర వ్యాఖ్యలు


మొదటిపేజీ తరువాయి –బ్రేక్-అప్‌లను వైఫల్యాలుగా పరిగణించకూడదని, వాటిని వ్యక్తిగత ఎదుగుదలకు లభించిన అవకాశాలుగా చూడాలని ఆమె పేర్కొన్నారు. ఇటీవల కరీమ్ రహ్మా హోస్ట్ చేసిన 'సబ్వే టేక్స్' అనే ఇంటర్నెట్ టాక్ షోలో ఆమె ఈ అభిప్రాయాలను పంచుకున్నారు. న్యూయార్క్ సబ్వేలో జరిగిన ఈ ఇంటర్వ్యూలో 56 ఏళ్ల లోపెజ్ మాట్లాడుతూ, "బ్రేక్ అప్‌లు వైఫల్యాలు కావు. నిజానికి మనల్ని మనం మరింత మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి అవొక లాంచ్‌ప్యాడ్ వంటివి. ఎవరైనా విడిపోయినప్పుడు విచారించకుండా మనం పార్టీ చేసుకోవాలి. 'మీరు విడిపోయారా? కంగ్రాట్స్' అని చెప్పాలి. ఎందుకంటే, అది ఆ ఇద్దరి శ్రేయస్సు కోసం తీసుకున్న సరైన నిర్ణయం కావచ్చు" అని వివరించారు. తన జీవితంలో ఎదురైన మానసిక సవాళ్ల నుంచే తాను అత్యధికంగా నేర్చుకున్నానని జెన్నీఫర్ లోపెజ్ తెలిపారు. "నా జీవితంలో మానసికంగా, వైయుక్తికంగా నేను ఎదిగింది కేవలం హృదయం ముక్కలైన సందర్భాల్లోనే. అది ప్రేమ వైఫల్యం కావచ్చు లేదా వృత్తిపరమైన నిరాశ కావచ్చు. అటువంటి క్లిష్ట సమయాల్లోనే 'అసలేం జరిగింది? మన ప్రవర్తన ఎలా ఉంది? మున్ముందు ఏం చేస్తే బాగుంటుంది?' అని మన గురించి మనం ఆత్మపరిశీలన చేసుకుంటాం. మనల్ని మనం మార్చుకోవడానికి ప్రయత్నిస్తాం" అని ఆమె పేర్కొన్నారు. హాలీవుడ్ నటుడు బెన్ అఫ్లెక్‌ను 2022లో వివాహం చేసుకున్న జెన్నీఫర్ లోపెజ్, 2025లో ఆయన నుంచి విడాకులు తీసుకున్నారు. ఇది ఆమెకు నాలుగో విడాకులు. ఈ నేపథ్యంలో సంబంధ బాంధవ్యాలపై ఆమె చేసిన ఈ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## గూడూరులో దేశంలోనే అతిపెద్ద ఫర్నిచర్ పార్క్ రాబోతోంది:



మొదటిపేజీ తరువాయి –పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సాగుతున్న 'పీ4' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... దేశానికే ఆదర్శంగా నిలిచిన డ్వాక్రా సంఘాల తరహాలోనే, రాష్ట్రంలో ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దేశానికి వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రం టాప్‌లో దూసుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే గూడూరులో దేశంలోనే అతిపెద్ద 'మెగా ఫర్నిచర్ పార్క్' రాబోతోందని, దీని ద్వారా దాదాపు 10 వేల మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చంద్రబాబు ప్రకటించారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధితో పాటు పేదలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించి, సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ అందిస్తామని హామీ ఇచ్చారు.

## కొండపై హత్యకు ముందే రిహార్సల్.. పుణే కేసులో సంచలన విషయాలు



మొదటిపేజీ తరువాయి –హత్యకు ముందు నిందితులు సియా గోయల్, చేతన్ చౌదరి ఓ కొండపై రిహార్సల్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. మార్కెట్ యార్డ్ సమీపంలోని ఓ కొండపై హత్య ఎలా చేయాలనే దానిపై ముందుగా ప్రాక్టీస్ చేసినట్లు ఇద్దరూ విచారణలో అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం జూన్ 18న లోహగడ్ కోట వద్ద కేతన్ అగర్వాల్‌ను కొండపై నుంచి తోసి హత్య చేసినట్లు వెల్లడించారు. హత్య జరిగిన రోజు చేతన్ చౌదరి ఉపయోగించిన స్కూటర్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతడి సమక్షంలో లోహగడ్ కోట వద్ద ఘటనను సీన్ రీక్రియేట్ చేస్తున్నారు. అలాగే సీసీటీవీ ఫుటేజీలో కనిపించిన వ్యక్తి చేతన్ చౌదరేనని నిర్ధారించేందుకు అతడి నడక తీరుపై (గైట్ అనాలిసిస్) కూడా పోలీసులు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ప్రత్యక్ష సాక్షులు లేకపోవడం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది. దీంతో ఆధారాలు, ఫోరెన్సిక్ నివేదికలు, సీసీటీవీ ఫుటేజీలు, నిందితుల వాంగ్మూలాలు వంటి అంశాలపైనే దర్యాప్తు కొనసాగుతోంది. న్యాయస్థానంలో కేసును బలంగా నిరూపించాలంటే 'పంచశీల సూత్రాల' ప్రకారం అన్ని ఆధారాలు ఒకదానికొకటి అనుసంధానమై, నిందితులే నేరానికి పాల్పడ్డారని సందేహానికి తావులేకుండా రుజువు చేయాల్సి ఉంటుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి నాయకులు



**కౌతాళం జూలై 1 మనం ప్రభ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కౌతాళం మండల కేంద్రం వైయస్సార్ నగర్ లో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎంతో క్లిష్ట పరిస్థితులు ఉన్న ఇచ్చిన మాట ప్రకారం సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రతి ఇంటింటికి వచ్చి అందజేయడం చాలా సంతోషకరంగా ఉంది అని పెన్షన్ లబ్ధిదారులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని చేస్తున్న అభివృద్ధిని మరియు సంక్షేమాన్ని ప్రజలు గుర్తించుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అన్ని పథకాలు అందేలా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజుగారు, మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్ గారు, కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానందు గారు, టిడిపి నాయకులు ముకన్నా, రమేష్, సుల్తాన్ సుభాన్, లింగేష్, రేవన్న, వీరేష్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజసేవే లక్ష్యంగా పనిచేయాలి పట్టణ కార్యదర్శి గా సుశీల కు భాద్యతలు



**కడప బ్యూరో జులై :01 ,ప్రభ మనం:** సమాజ సేవా కార్యక్రమాల విస్తరణకు మరో అడుగు వేస్తూ ఆర్ బి ఎన్ ఫౌండేషన్ కడప పట్టణ కార్యదర్శి గా సగిలి సుశీల ను నియమించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ,చైర్మన్ పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు.కడప పట్టణంలోని ఓల్డ్ బైపాస్ రోడ్డులో ఉన్న ఆర్ బి ఎన్ ఫౌండేషన్ ట్రస్ట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లే బాధ్యతలను సగిలి సుశీల కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మిషన్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ ద్వారా అర్హులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. పట్టణ జిల్లా, స్థాయిల్లో సంస్థ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, ఫౌండేషన్ విస్తరణకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. సంస్థ ఆశయాలు, సిద్ధాంతాల సాధన కోసం నిరంతరం పనిచేస్తూ, స్వచ్ఛంద సేవకులను ప్రోత్సహించి సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే ఆర్ బీఎన్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు..

## ఉపాధి హామీ పథకంలో పాత విధానమే అమలు చేయాలి

బ్నితుగ్గలిలో ఉపాధి కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా



**తుగ్గలి జూన్ 1 ( ప్రభ మనం న్యూస్ ):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గతంలో అమలులో ఉన్న విధానాన్నే కొనసాగించాలని, వీబీజీ రామ్‌జీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తుగ్గలి మండల ఉపాధి హామీ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానాల వల్ల గ్రామీణ పేదలు, ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో గతంలో ఉన్న విధంగా పనులు కల్పించడం, కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించడం, పనిదినాలను పెంచడం, గ్రామీణ పేదలకు ఉపాధి భద్రత కల్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ధర్నా అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సంబంధిత అధికారులకు అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీరాములుతో పాటు సంఘం నాయకులు రంగారెడ్డి, రంగస్వామి, ఈశ్వరప్ప , ఉపాధి హామీ కూలీలు, మహిళలు, గ్రామాల నుంచి వచ్చిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గుడిసె కృష్ణమ్మక్క జన్మదిన వేడుకలు - విద్యార్థులకు అన్నదానం





**ఆలూరు జూలై 01 ( ప్రభ మనం న్యూస్):** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మక్క జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలూరు నియోజకవర్గం సురేంద్ర నాయుడు యువసేన అధ్యక్షుడు ఆస్పరి ఓబులేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం బుధవారం ఆదోని పట్టణంలోని కృష్ణమ్మక్క నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు సురేంద్ర నాయుడు యువసేన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆస్పరి హైస్కూల్‌లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు భోజనాన్ని అందించి వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజకవర్గం సురేంద్ర నాయుడు యువసేన అధ్యక్షుడు ఆస్పరి ఓబులేష్ నాయుడు, మేకల రంగనాథ హాజరై మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, విద్యార్థుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని గుడిసె కృష్ణమ్మక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌తో ప్రతి ఇంటికి భరోసా







**పెద్దకడబూరు జులై 01 ప్రభ మనం:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మంగళవారం పెద్దకడబూరు మండలం గవిగట్టు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ పంపిణీ చేశారు"రైతే రాష్ట్రానికి వెన్నెముక రైతుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు,సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం కూటమి ప్రభుత్వ బాధ్యత. రైతు సంక్షేమం,ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని.కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తోంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రతి పేద కుటుంబానికి భరోసాగా నిలుస్తోంది.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులకు ప్రతి నెల ఆర్థిక భరోసా అందించడం మా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బసలదొడ్డి ఈరన్న,మండల అధ్యక్షులు మల్లికార్జున,సొసైటీ చైర్మన్ కందనాతి నర్సప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల యేసేబు,గ్రామ నాయకులుముని, హనుమంతు,ఈరన్న మరియు క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జి లు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం నియోజకవర్గం మీరూ . బాలనాగిరెడ్డి నేడు కౌతాళం మండలం బదినేహాల్ గ్రామంలో త్రాగు నీరు కొరకు మినీ ట్యాంకులను ప్రారంభించడం జరిగింది








**కౌతాళం జులై 1 మనం ప్రభ న్యూస్:** కౌతాళం మండల కేంద్రమైనా బదినేహాల్ గ్రామంలో త్రాగు నీరు ఇబ్బంది ఉండడంతో గ్రామ ప్రజల అవస్థలు చూడలేక ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గారు గ్రామంలో మినీ ట్యాంకులను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మినీ ట్యాంకుల వల్ల నీరు వృధాగా పోకుండా ఉండేందుకు తోడ్పడతాయి అని రానున్న రోజులలో వర్షాలు తక్కువగా ఉండటం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు పొదుపుగా వాడుకొని నీటి హృధాని అరికట్టాలని అని అన్నారు. అలాగే గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకుని వెళ్తే కచ్చితంగా నెరవేరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి గారు, కౌతాళం మండల అధ్యక్షులు దేశాయ్ ప్రహ్లాద ఆచారి, గ్రామ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బిఆర్ వీరభద్ర గౌడ్ గారు మరియు కుంటనహాల్ మాజీ సర్పంచ్ శివరాం,వెంకటరామిరెడ్డి,అత్రితనయ గౌడ్ యూత్, వివిధ గ్రామాల సర్పంచులు మరియు ఎంపిటిసిలు, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# రైతుల సంక్షేమమే సహకార సంఘం ధ్యేయం

పెద్దకడబూరు సహకార సంఘం ప్రగతి పథంలో ముందంజ

సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి రైతులందరూ భాగస్వాములు కావాలి

"సహకార్ సే సమృద్ధి" కార్యక్రమంలో పిలుపునిచ్చిన అధ్యక్షులు టి. ఆంజనేయులు













**పెద్ద కడుబూరు జులై 01,ప్రభ మనం:** మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు బుధవారం మొక్కలు నాటి, రైతులకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "సహకార్ సే సమృద్ధి" కార్యక్రమంలో భాగంగా పెద్దకడబూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు టి. ఆంజనేయులు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే సహకార సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రైతులకు అవసరమైన ప్రతి దశలో సహకార సంఘం అండగా నిలుస్తోందని, ఇప్పటికే సుమారు రూ.5 కోట్ల విలువైన దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలు మంజూరు చేసి రైతుల సాగుకు చేయూతనిచ్చినట్లు తెలిపారు. అలాగే సకాలంలో నాణ్యమైన ఎరువులు, సబ్సిడీ విత్తనాలు, ఇతర వ్యవసాయ అవసరాలను అందుబాటులో ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సహకార సంఘాల అభివృద్ధికి రైతుల సహకారం అత్యంత అవసరమని పేర్కొంటూ, తీసుకున్న రుణాలను గడువులోపు చెల్లించడం ద్వారా సంఘం ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని, అదే నిధులను తిరిగి రైతులకే రుణాల రూపంలో అందించే అవకాశం కలుగుతుందని అన్నారు. రైతులు రుణాల చెల్లింపులో బాధ్యతగా వ్యవహరించి సహకార స్ఫూర్తిని చాటాలని కోరారు. ఎన్. రమాకాంత్ రెడ్డి ఆశీస్సులు, మార్గదర్శకత్వంలో సహకార సంఘం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తూ, రైతులకు నాణ్యమైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకులో సంఘం కట్టుబడి ఉందన్నరు. ఈ కార్యక్రమం శ్రీ గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బరువు తగ్గాలనుకుంటున్నారా? అయితే, మీరు కాఫీ తాగటం ఇలా అలవాటు చేసుకోండి..



కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**బరువు తగ్గండి..**

మీరు బరువు తగ్గాలనుకుంటే, కాఫీ మీకు ఉత్తమ ఎంపిక. తీయని కాఫీ తాగడం ద్వారా మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు. అలాగే, కాఫీలో ఉండే కెఫిన్ జీవక్రియను పెంచడానికి, కొవ్వును కాల్చడానికి సహాయపడుతుంది. కెఫీన్ మీ హృదయ స్పందన రేటు, శక్తి వ్యయాన్ని తాత్కాలికంగా పెంచుతుంది. రోజంతా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడంలో మీకు సహాయపడుతుంది.

**యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి..**

యాంటీఆక్సిడెంట్ల ప్రధాన వనరులలో కాఫీ ఒకటి. క్యాన్సర్, గుండె జబ్బులు, అకాల వృద్ధాప్యంతో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్, సెల్-డ్యామేజింగ్ మాలిక్యూల్స్ హానికరమైన ప్రభావాలతో పోరాడటానికి యాంటీఆక్సిడెంట్లు శరీరానికి సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవు. అలాగే, తియ్యని కాఫీ మీ శరీరం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. తగిన మోతాదులో కాఫీ తాగితే గుండె సమస్యలు, డయాబెటీస్, స్ట్రోక్స్ తదితర సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మ, ప్రోస్టేట్ వంటి క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి.

**మూడ్ మెరుగుదల**

రోజూ జరిగే కొన్ని విషయాలు మనల్ని బాగా అలసిపోయేలా చేస్తాయి. ఇది మానసిక అలసట, ఒత్తిడికి కారణమవుతుంది. తీయని కాఫీ తాగడం వల్ల మన మానసిక స్థితి మెరుగుపడుతుందని అంటారు. కాఫీలోని కెఫిన్ మన మెదడులో డోపమైన్, సెరోటోనిన్ వంటి హార్మోన్లను విడుదల చేయడానికి సహాయపడుతుంది. కాఫీ సువాసన, దాని రుచి మన మనస్సు శ్రేయస్సుకు సహాయపడుతుంది. రోజుకు రెండు లేదా మూడు కప్పుల కాఫీ తాగేవారు ఎక్కువకాలం జీవిస్తారని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. కాఫీ అలవాటు డిప్రెషన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లకు అద్భుతమైన మూలం. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే, కాఫీని మితంగా తాగితేనే మంచిది. అతిగా తాగటం వల్ల కూడా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఎక్కువ కాఫీలు తాగటం వల్ల ఆకలి మందగించేలా చేస్తుంది. నిద్ర లేమి సమస్యలను కలిగిస్తుంది. జీర్ణ సమస్యలు కనిపిస్తాయి. ఒత్తిడి పెరుగుతుంది. ఎసిడిటీ సమస్యలు వేధిస్తుంది.

## వైద్య సేవలే మా ధ్యేయం.. డాక్టర్ల దినోత్సవంలో వైద్యాధికారుల సందేశం



**తుగ్గలి, జూలై 1 (ప్రభ మనం న్యూస్):** మండల పరిధిలోని పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ భాషాలను వైద్య సిబ్బంది శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్ హనుమంత్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ బందయ్య, పీహెచ్ఎన్ రామక్కతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అవసరమైతే దీన్ని ఇంకా పత్రికా శైలిలో మరింత ఆకర్షణీయంగా కూడా మార్చి ఇవ్వగలను.

## ఓటరు జాబితా సర్వేలో నిర్లక్ష్యానికి తావులేదు

అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు: తహసీల్దార్ రవి



**తుగ్గలి, జూలై 1 ( ప్రభా మనంన్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్వేను బుధవారం తహసీల్దార్ రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించి, నమోదవుతున్న వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవి మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శించినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని, మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్లను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తొలగించాలని సిబ్బందికి సూచించారు. సర్వేను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించాలని, ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి ఓటర్ల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా తమ వివరాలను సక్రమంగా అందించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సహకరించాలని తహసీల్దార్ రవి విజ్ఞప్తి చేశారు.

## చేదు అని చిన్నచూపు చూడకండి.. వేపతో వెలకట్టలేనన్ని ప్రయోజనాలు











వేపాకు అనేది అందరికీ సులభంగా దొరకుతుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని చెబుతుంటారు. అనేక ఔషధ గుణాలు ఉన్న ఈ మొక్క రుచి చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మాత్రం అనేక ప్రయోజనాలు కలిగిస్తుందంట. కాగా, అవి ఏవో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం.


వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది. వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది.

శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు. శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు.


ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.

అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది. అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది.


## ఫోన్ ఎక్కువగా చూడటం వలన బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా?










ప్రస్తుతం బ్రెయిన్ ట్యూమర్ కేసులనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి, వర్క్ ప్రెషర్ ఇలా చాలా కారణాల వలన అనేక మంది బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్నారు. మెదడులో కణితి కనిపించడాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కాగా, నేడు ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం. కాబట్టి అసలు బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏంటి? ఎక్కువగా ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాల గురించి తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం.

బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు.

అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు.

బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.

అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట. అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట.

## స్టార్ హెూటళ్లలో చెఫ్‌లు తెల్ల టోపీలు ఎందుకు ధరిస్తారు? అసలు కారణం ఇదే!



నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు.. స్టార్ హెూటళ్ళు, రెస్టారెంట్లలో వివిధ వంటకాలు తయారు చేసే చెఫ్‌లు పూర్తి అర్హతలు ఉండే ఆ ఉద్యోగానికి వస్తారు. చెఫ్‌గా ఉండటం కూడా ఒక వృత్తి.. ఇలా ఎందుకు ధరిస్తారోనని మీరెప్పుడైనా ఆలోచించారా?

**చెఫ్‌లు తెల్లటి టోపీలు ఎందుకు ధరిస్తారు?**

చెఫ్‌లు ధరించే తెల్ల టోపీని పాక కళకు చిహ్నంగా భావిస్తారు. దీనిని ధరించడం కేవలం ఒక సంప్రదాయం కాదు, ఇది ఒక ఫ్యాషన్. దీని వెనుక అనేక నిర్దిష్ట కారణాలు ఉన్నాయి. అవి చెఫ్‌లు ధరించే ఈ తెల్ల టోపీని టోక్ లేదా టోక్ బ్లాంచ్ అంటారు. 100 మడతలు ఉన్న టోపీ పాక నైపుణ్యాన్ని సూచిస్తుంది. మొత్తంమీద మడతలు ఉన్న ఈ స్థూపాకార టోపీని చెఫ్ వృత్తికి చిహ్నంగా చెబుతారు.

**రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు**

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి?

**ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం**

**తెల్ల టోపీ చరిత్ర:**

టోక్ బ్లాంచ్ ధరించే చెఫ్‌ల ఆచారం 18వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లో ఉద్భవించింది. ప్రసిద్ధ చెఫ్ మేరీ-ఆంటోయిన్ కారమ్ చెఫ్ టోక్ అనే తెల్లటి కోటును ప్రవేశపెట్టారు. గతంలో ఫ్రెంచ్ చెఫ్‌లు కాస్క్ ఎ మాచే అనే స్టాకింగ్ క్యాప్‌ను ధరించేవారు. తరువాత వంటగది పరిశుభ్రతకు సంబంధించిన కారణాల వల్ల వారు తెల్లని దుస్తులు ధరించడం ప్రారంభించారు. ఆ తర్వాత నైపుణ్యం, వృత్తి నైపుణ్యాన్ని సూచించడానికి చెఫ్‌లు 18-అంగుళాల తెల్లని టోపీలను ధరించడం ప్రారంభించారు.

**ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?**

**ఆరోగ్య కారణాల వల్ల తెల్ల టోపీ:**

చెఫ్‌లు టోపీలు ధరిస్తారు. సంప్రదాయం కోసం మాత్రమే కాదు. ఇది ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్. వంట చేసేటప్పుడు భద్రత, పరిశుభ్రతను కాపాడుకోవడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వంటగది పరిశుభ్రత కారణాల వల్ల చెఫ్‌లు ఈ పొడవైన తెల్లటి టోపీలను ధరిస్తారు. ఇది ఆహారంలోకి జుట్టు రాకుండా నిరోధిస్తుంది. ఇది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి వీలు కల్పిస్తుంది. మరొక కారణం ఏమిటంటే ఈ టోపీలు చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉంటాయి. వంట చేసేటప్పుడు శరీరం వేడిగా ఉంటుంది. దీనివల్ల చెమట పడుతుంది. అందువల్ల చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉన్న ఈ టోపీలను చెఫ్‌లు పరిశుభ్రత కారణాల వల్ల ధరిస్తారట. ఇది చెఫ్‌లు పనిలో వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణను కొనసాగించడానికి సహాయపడుతుంది.

**మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్‌తో మార్కెట్ షేక్!**

అయితే, నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు, పిల్‌బాక్స్ టోపీలు, బేస్‌బాల్ క్యాప్‌లను ధరిస్తారు.

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com